సాక్షి



# ప్రయాణికుల భద్రతకు పెద్దపీట

- త్వరలో మొబైల్ యాప్ సేవలు
- మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి

**సాక్షి, సిటీబ్యూరో:** ప్రయాణికులకు సురక్షితమైన, పూర్తి భద్రత కలిగిన రవాణా సదుపాయాలను అందజేసినప్పుడే ప్రజారవాణా వ్యవస్థలు విజయవంతమవుతాయని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో రైళ్లలో ప్రయాణికుల భద్రత కోసం అత్యున్నతమైన ప్రమాణాలతో ప్రత్యేక మొబైల్ యాప్ సేవలను త్వరలో అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. శుక్రవారం బేగంపేట్‌లోని మెట్రో భవన్‌లో 'టెక్నాలజీస్ ఫర్ ట్రాన్సిట్ టూ ఎన్హాన్స్ మొబిలిటీ అండ్ సేఫ్టీ యాక్సెసిబిలిటీ' (టీయూటీఈఎం) అనే అంశంపైన వర్క్‌షాపు జరిగింది. ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అందజేసే రూ.3.3 కోట్ల నిధులతో ప్రయాణికుల భద్రత కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నారు. హైదరాబాద్ బిట్స్, ఐఐటీ ముంబయి, ఐఐటీ ఖరగ్‌పూర్ విద్యాసంస్థల సంయుక్త భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రోరైల్ ఈ మొబైల్ యాప్ రూపకల్పన ప్రాజెక్టును చేపట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం మొట్టమొదటి వర్క్‌షాపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ (మహిళా భద్రతా విభాగం) శిఖా గోయల్, బిట్స్ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సౌమి ముఖర్జీ, ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధి కౌశల్ సాహు,ప్రొఫెసర్ పి.యోగేశ్వరి, ప్రొఫెసర్ ప్రశాంత సాహు, ప్రొఫెసర్ అవిజిత్ మాజీ, ప్రొఫెసర్ అర్కోపాల్ గోస్వామి, ప్రొఫెసర్ శ్రేయాస్ భారుల్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నలువైపులా మెట్రో రైల్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందని చెప్పారు.ఈ క్రమంలో ప్రయాణికులకు పటిష్టమైన, వేగవంతమైన భద్రతా సదుపాయాలను అందజేసేవిధంగా మొబైల్ యాప్ సేవలు అందుబాటులో సాధారణ ప్రయాణికులతో పా టు, మహిళా ప్రయాణికుల భద్రత తమకు ఎంతో ముఖ్యమని చెప్పారు.అన్ని రకాల మొబైల్ ఫోన్ వినియోగదారులు ఈ సేఫ్టీ యాప్‌ను వినియోగించుకొనేందుకు అనుకూలంగా ఉండాలన్నారు. అడిషనల్ డీజీపీ శిఖా గోయల్ మాట్లాడుతూ, సేఫ్టీయా ప్ కోసం తాము అన్ని విధాలుగా సహకరించనున్నట్లు తెలిపారు.మహిళలు, అన్ని వర్గాల భద్రతకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇబ్బందులకు గురయ్యే ప్రయాణికులు మొబైల్ యాప్ ద్వారా సత్వరమే రక్షణ పొందేవిధంగా ఉండాలని చెప్పారు.ఈ వర్క్‌షాపులో వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.